క్లుప్తంగా

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ రెహమాన్

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని నల్లకుంట చెరువులో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను సోమవారం ఏసీపీ ఎం.ఏ రెహమాన్ పరిశీలించారు. విగ్రహాలు నిమజ్జనం చేసే సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహాలను తెప్పపైన చెరువులోకి తీసుకెళ్లే సమయంలో గజ ఈతగాళ్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. అపశ్రుతి జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

పోలీసుల సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న సీఐ మధు

మధిరరూరల్: ఇటీవల వరదల సమయాన ప్రజలకు పోలీసులు అందించిన సేవలు అభినందనీయమని కాంగ్రెస్ నాయకుడు ఐలూరి సత్యనారాయణరెడ్డి తెలిపారు. పాలవాగు ఉధృతిని గుర్తించి అర్ధరాత్రి సమయాన వంగవీడు ప్రజలను అప్రమత్తం చేసిన మధిర సీఐ మధు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవిని సోమవారం వంగవీడులో గ్రామస్తులు సన్మానించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో సీఐ, ఎస్సైలు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారంతో వరదల సమయాన తాము విధులు నిర్వర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

బోనకల్: మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతీబాపూలే గురుకుల పాఠశాలలో సోమవారం ఇన్‌స్పైయిర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై కోటా కిషోర్‌బాబు, పంజి జైపాల్ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు జీవిత లక్ష్యం, విశ్వ నాయకత్వ నైపుణ్యాలు నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షౌర వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఏన్కూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఏన్కూరు: క్షౌర వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు వెంకటప్పయ్య కోరారు. మండల కేంద్రంలో సోమవారం ప్రపంచ క్షౌరవృత్తిదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్ నుండి సినిమా థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రావులపాటి నర్సింహారావు, రాకేష్, రాజు, ఇమామ్‌బాబు, రమేష్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంటకనారాయణ పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే పర్యటన

కారేపల్లి: మండలంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలాల్లోని పలు గ్రామాల్లోని వినాయకుల విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం భారత్ నగర్, బొడ్రాయి సెంటర్‌లో ఉన్న పలు నిరుపేదలు నివసించే గుడిసెలు, రేకుల షెడ్‌లను పరిశీలించి, మొదటి విడతలో వచ్చే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని నిరుపేద బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



కారేపల్లి: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



వైరాలో నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, తదితరులు



సత్తుపల్లిరూరల్: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్



చింతకాని: లచ్చగూడెంలో వినాయకుడి శోభాయాత్ర

గంగమ్మ ఒడికి గణనాథుడు

- కనుల పండువగా శోభాయాత్ర
- నిమజ్జన వేడుకలను చూసేందుకు తరలిన జనం

గణపతి బొప్పా మోరియా.. గణేష్ మహారాజ్‌కు జై.. భక్తుల నినాదాలతో సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాలు మార్మోగాయి. భక్తులతో తొమ్మిదిరోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. ఆయా మండలాల్లో వినాయకుడిని ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు పూజలు, అన్నదానాలు నిర్వహించారు. ఉత్సాహంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటల్లో పలువురు అధిక ధరలకు దక్కించుకున్నారు. స్వామివారిని ట్రాక్టర్‌పై అలంకరించి డప్పువాయిద్యాలతో నృత్యాలు చేస్తూ.. బాణసంచాలను కాలుస్తూ.. రంగులు చల్లుకుంటూ శోభాయాత్ర నిర్వహించి దగ్గరలోని చెరువులు, వాగుల్లో నిమజ్జనాలు చేశారు. ఈ క్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: గణనాథుడి శోభాయాత్ర



కొణిజర్ల: శోభాయాత్రలో కోలాటమాడుతున్న మహిళలు



ఏన్కూరులో..



వైరా: గణేష్ విగ్రహాల శోభాయాత్ర..



ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై వెంకటేష్



తల్లాడ: లక్ష్మీపురంలో.. భాగం నీరజా చౌదరి, తదితరులు



వైరారూరల్: దాచాపురంలో..



కొణిజర్ల: అమ్మపాలెంలో..



వేంసూరు: చౌడవరం తండాలో పూజలు చేస్తున్న మట్టా దయానంద్, తదితరులు



ముదిగొండ: అయ్యగారిపల్లిలోని లడ్డూ వేలంలో..



కల్లూరురూరల్: కొర్లగూడెంలో..



వైరా: క్రేన్ సాయంతో విగ్రహాన్ని దింపుతున్న దృశ్యం



కొణిజర్లలో..



వైరా: నల్లకుంట చెరువులో నిమజ్జనం చేస్తున్న భక్తులు



తల్లాడ: కలశాన్ని ఊరేగింపు చేస్తున్న ఆర్యవైశ్య నాయకులు



చింతకాని: రాఘవాపురంలో.. ఎస్సై నాగుల్‌మీరా

బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

వైరా: ఖమ్మంలోని మున్నేరు వరద ముంపు బాధితులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నా ఖమ్మం కోసం నేను కార్యక్రమంలో భాగంగా వైరాలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.లక్ష విరాళాలు సేకరించారు. విరాళం నగదుతో 200 కిట్ల నిత్యావసర వస్తువులు తయారు చేసి సోమవారం కరస్పాండెంట్ జయప్రకాశ్ పాఠశాల బస్సులో ముంపు బాధితులకు పంపిణీ చేసేందుకు పంపించగా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ జాతీయ జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చింతల వేణు మాట్లాడారు. వరద ముంపు ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో వృద్ధురాలికి..

పెనుబల్లి: పెనుబల్లికి చెందిన నిరుపేద వృద్ధురాలికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు వితరణగా అందజేశారు. పెనుబల్లికి చెందిన జెత్రిపోతుల కమలమ్మకు లయన్స్‌క్లబ్ సభ్యుడు రామడుగు రాజా కుమార్తె జ్ఞాన సమైఖ్య పుట్టిన రోజు సందర్భంగా కమలమ్మకు బియ్యం, నిత్యావసర సరుకులు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ అబ్దుల సలాం, శ్రీదరాల సుబ్బారావు, ఎస్ అనంత్, నేరేటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



పెనుబల్లి: కమలమ్మకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

క్రమశిక్షణతో కృషిచేస్తే లక్ష్యసాధన



రంగారావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

తల్లాడ: విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాలు సొంతమవుతాయని ప్రేరణ ఉపన్యాసకులు ఎం.డీ.నవాబ్ పాషా తెలిపారు. తల్లాడలోని కేఎస్ఎం విద్యాసంస్థల వ్యవస్థాపకులు కోటగిరి రంగారావు వర్ధంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం అలవర్చుకోవాలన్నారు. శ్రద్ధగా చదివి లక్ష్యాలను చేరుకుంటే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం, డబ్బు లభిస్తాయన్నారు. తొలుత రంగారావు విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్, కేఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ టి.రామారావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బి.ఆంజనేయులుతో పాటు తాతా బాస్కర్‌రావు, నల్లమల పుల్లయ్య, శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వర్‌రావు, పి.మురళీకృష్ణ, శశాంక్, దారా విష్ణుమోహన్‌రావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

వైరారూరల్: మండలంలోని విప్పలమడక పంచాయతీ కార్యదర్శి వేము రామకృష్ణ బదిలీ కావడంతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామంలో గత ఐదున్నరేళ్లుగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన సత్తుపల్లి మండలంలోని సదాశివునిపేటకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తుమ్మల జాన్‌పాపయ్య, పారుపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీటీసీలు ఆకుల ప్రసాద్, కొలికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవులు, కొల్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యదర్శి రామకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం


సబ్‌ప్లాన్ నిధులు కేటాయించండి..



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి నియోజకవర్గానికి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, సీఆర్ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాగమయి కోరారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే.. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అదే విధంగా టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నినాదాలు చేస్తున్న యూనియన్ నాయకులు

మధిర: టీఎస్ఆర్‌టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మధిర డిపో సమీపంలోని ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు తల్లపురెడ్డి చిన్న నర్సిరెడ్డి యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పద్మావతి మాట్లాడుతూ.. యూనియన్ లేనప్పటి పరిస్థితులను వివరించారు. ఆర్టీసీ కార్మికులకు సమస్యలను వివరించడంలో, ఆ సమస్యలను పరిష్కరించడంలో యూనియన్ పనితీరును తెలిపారు. కార్యక్రమంలో డిపో అధ్యక్షులు గోపాలకృష్ణ, పీజే రావు, పద్మావతి, ఇస్మాయిల్, సుందర్ రావు, నాగరాజు, కిషోర్ కుమార్, జీవన్, నాగుల్ మీరా, కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హామీలు నిలబెట్టుకోవాలి



భవన్నపాలెంలో సీతారాం ఏచూరికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

పెనుబల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం పెనుబల్లి మండలంలోని భవన్నపాలెంలో సీపీఎం 14వ గ్రామ మహాసభలు నిర్వహించి, ఆ పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన ఆ పార్టీ జాతీయ కార్యదర్శి సీతారామ ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సత్యం, అప్పారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


అయ్యగారిపల్లిలో..



అయ్యగారిపల్లిలో మాట్లాడుతున్న వరప్రసాద్

ముదిగొండ: మండలపరిధిలోని అయ్యగారిపల్లిలో కుక్కల రామచందర్‌రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ మహాసభలో సీపీఎం జిల్లా నాయకుడు వాసిరెడ్డి వరప్రసాద్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు వెంకన్న, కల్యాణ్, తిరుపతి, శ్రీనివాసరావు, కుటుంబరావు, వెంకటేలు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలి



మహాసభలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

బోనకల్: కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విదానాలను తిప్పి కొట్టాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని చిరునోములలో మహాసభ నిర్వహించారు. పార్టీ పతాకాన్ని సత్యాల వెంకట్రావమ్మ ఆవిష్కరించారు. సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో విఫలం చెందాయన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా నిమ్మల రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, నిమ్మతోట ఖానా, నీలకంఠం రాము, పంతంగి శ్రీను, కిలారు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల వారసత్వాన్ని కొనసాగించాలి



ప్రొద్దుటూరులో మాట్లాడుతున్న పుల్లయ్య

చింతకాని: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల వారసత్వాన్ని కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పుల్లయ్య తెలిపారు. సోమవారం మండలంలోని ప్రొద్దుటూరులో బైక్ ర్యాలీ అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. భూస్వామ్య, రాచరిక, బానిసత్వంపై తిరగబడి వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగించిందే వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ వైరా డివిజన్ కార్యదర్శి అర్జున్‌రావు, డివిజన్ నాయకుడు బాబు, సీతారాములు, భద్రయ్య, జాని, శ్రీను, వెంకన్న, సైదా, బద్రి, వీరభద్రం, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట అమరవీరులకు నివాళి



మీనవోలులో అమరవీరుల స్తూపానికి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామంలో.. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్తూపం వద్ద వీరులకు సీపీఎం మండల నాయకులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో షేక్ నాగుల్‌మీరా, రామిశెట్టి సురేష్, నాగులవంచ వెంకట్రామయ్య, మన్నె శ్రీను, ప్రభుదాసు, మేకల పుల్లయ్య, షేక్ మొహిద్దీన్, రామిశెట్టి కృష్ణ, షేక్ మౌలాలి, బాజీ, రాజేంద్ర, ఉద్దండు, నంద్రు ప్రభుదాసు, తదితరులున్నారు.